


# కిలాడీ మహిళ ఘరానా మోసం!

## పటాన్‌చెరులో వెలుగు చూసిన వైనం

### బంగారం, ప్లాట్లు, విల్లాల పేర రూ.20 కోట్లు వసూలు

- డబ్బులు అడిగినందుకు మహిళలపై దాడి
- పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు

తక్కువ ధరకు బంగారం, విల్లాలు, ప్లాట్లు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి ఓ కిలాడీ లేడీ ఘరానా మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఉంటున్న మహిళ పలువురు మహిళల వద్ద రూ.20 కోట్ల వరకు బంగారం, డబ్బులు తీసుకొని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం వివరాలు ఇలావున్నాయి. పటాన్‌చెరు ఎపీఆర్ గ్రాండియాలో నివాసం ఉంటున్న విద్య అనే మహిళ పలువురు మహిళలకు మాయమాటలు చెప్పి సుమారు రూ.18 నుంచి రూ.20 కోట్ల మోసం చేసినట్లు బాధితులు పోలీసు లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

- పటాన్‌చెరు, (సిరిన్యూస్)



2


తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, అక్టోబర్ 10, 2025 | సంపుటి-1 సంచిక-298 పేజీలు-11
The Largest Readers Local Digital Daily




# చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు

- హాజరైన ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు
- శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షల వెల్లువ
- మిఠాయి పంచి టపకాయలు పేల్చి
- మీ అభిమానానికి కృతజ్ఞతలు : సుహాసిని రెడ్డి

5

# ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, వ్యయ పరిశీలకులు తో సమీక్ష
- జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సిహెచ్.సత్యనారాయణ రెడ్డి

4






# కరీంకుంటను మింగిన చైర్మన్‌పై కేసు

- కొంతాన్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి కబ్జా
- ఎట్టకేలకు స్పందించిన ఇరిగేషన్ అధికారులు

నీటిపారుదలకు చెందిన కుంటను రెండేళ్ళ నుండి కబ్జా చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌పై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. శివంపేట మండలం కొంతాన్‌పల్లిలోని కరీంకుంట శిఖం భూమిని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి కబ్జా చేసిన విషయాన్ని సిరి దినపత్రిక గత ఆగస్టు 13న కరీంకుంటను మింగిన రాబందులు.. అనే శీర్షికన పతాక శీర్షికలో కథనాన్ని ప్రచురించడం జరిగింది. గ్రామానికి చెందిన సర్వే నంబర్ 341లోని కరీంకుంటను కబ్జా చేసి రోడ్డును వేసినట్లు నీటిపారుదల శాఖ డీఈ బుచ్చిబాబు విచారణ చేపట్టి శివంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు 329 క్లాస్ 3, 324 క్లాస్ 4, సెక్షన్-3 పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- శివంపేట, (సిరిన్యూస్)



GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD.DEPARTMENT

From,
Sri. CH Bujjibabu, B.Tech.,
Deputy Executive Engineer,
Irr. Sub-Div No.6, Narsapur.

To,
The Station House Officer,
Shivampet Mandal,
Medak District

Letter No.DEE/ Irr Sub division 6/Narsapur/ 104/2025 Dt:08/10/2025

Sub: - Minor Irrigation –Irrigation Sub Division-6, Narsapur – Shivampet Mandal – Encroachment of Shikham FTL area of Kareem Kunta -Konthanpally(V), Shivampet(M), Medak (D)– Joint Survey conducted - Encroachment noticed in Shikam area - Request to take necessary action – Reg.

Ref: -1. Complaint Raised by Konthanpally Villagers on dt-17.06.2025
2. (Notice 1)/ Lr No DEE/ISD6/Narsapur/62/2025 Dt: 20.06.2025.
3. Lr No DEE/ISD6/Narsapur/83/2025 Dt: 18.07.2025.
4. (Notice 2)/ Lr No DEE/ISD6/Narsapur/92/2025 Dt: 13.08.2025.
5. Lr No DEE/ISD6/Narsapur/91/2025 Dt: 13.08.2025.

****

Anent to the reference & subject cited, wherein vide reference 1st cited ab[illegible] Villagers of Konthanpally have raised a Complaint in this office briefing that, Sri C[illegible] Venkatram Reddy resident of Konthanpally (V) have encroached the shikam, FTL an[illegible] area of Kareem kunta, Konthanpally (V) which belongs to the Survey No 341 to an extent of 03-27guntas.

In this regard joint inspection is conducted by me along with the Assistant Executive Engineer Shivampet Mandal , Mandal Surveyor and Revenue Inspector on 12.08.2025 and fixed the Shikam Boundaries as per Revenue records to an extent of 3 acres 27 guntas and during the inspection the shikam boundaries have been demarcated and notice that Sri Chinthal Venkatram Reddy have been encroached significantly into the shikam area by duly laying CC Road along with side Drain duly filling with the earthen soils which is directly affecting the submergence area of the tank and also Constructed RCC Culvert in the Shikam area and a temporary MS shed is constructed which affects the buffer area.

Further vide reference 2nd & 4th cited notices have been issued to Sri Chinthala Venkatram Reddy to clear the encroachments in the shikam area, but despite of the instructions given from this office no action regarding removal of encroachment has been taken up.

Vide refference 5th cited a letter was addressed to the Thasildar of Shivampet mandal as well as a copy to SHO Shivampet mandal to take necessary action regarding the encroachment of shikam area pertaining to kareem kunta situated at Konthanpally Village of Shivampet Mandal.

3



# మెరుగైన వైద్యం అందించాలి

- ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కల్పించాలి
- వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

4






# కిలాడీ మహిళ ఘరానా మోసం!

## పటాన్‌చెరులో వెలుగు చూసిన వైనం

- బంగారం, ప్లాట్లు, విల్లాల పేర రూ.20 కోట్లు వసూలు
- డబ్బులు అడిగినందుకు మహిళలపై దాడి
- పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో బాధితుల ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన పోలీసులు

**పటాన్‌చెరు, అక్టోబర్ 9 (సిరిన్యూస్)** తక్కువ ధరకు బంగారం, విల్లాలు, ప్లాట్లు ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి ఓ కిలాడీ లేడీ ఘరానా మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఉంటున్న మహిళ పలువురు మహిళల వద్ద రూ.20 కోట్ల వరకు బంగారం, డబ్బులు తీసుకొని మోసం చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితులు, పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం వివరాలు ఇలావున్నాయి. పటాన్‌చెరు ఎపీఆర్ గ్రాండియాలో నివాసం ఉంటున్న విద్య అనే మహిళ పలువురు మహిళలకు మాయమాటలు చెప్పి సుమారు రూ.18 నుంచి రూ.20 కోట్ల మోసం చేసినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వద్ద పనిచేస్తానని, తనకున్న పరిచయాలతో తక్కువ ధరకు బంగారం, విల్లాలు, ప్లాట్లు ఇప్పిస్తానని పటాన్‌చెరుకు చెందిన పలువురు మహిళల వద్ద భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు. తనకు చెందిన పెద్ద మనుషుల నుండి రూ.2వేల కోట్లు వస్తున్నాయని కంటైనర్లు కొనడానికి డబ్బులు కావాలని కూడా వసూలు చేసినట్లు చెప్పారు. కొంతమంది వద్ద బంగారం తీసుకుని ఎక్కువ బంగారం ఇస్తానని నమ్మించినట్లు వాపోయారు. గతంలో విద్య సికింద్రాబాద్ వారాసిగూడలో ఉండగా బాధితుల వద్ద నుండి డబ్బులు తీసుకొని పటాన్ చెరుకు మకాం మార్చినట్లు పలువురు బాధిత మహిళలు తెలిపారు. అయితే డబ్బులు తీసుకొని పట్టించుకోకుండా కాలయాపన చేస్తుండడంతో బాధిత మహిళలు డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా గురువారం ఇంటికి రావాలని చెప్పినట్లు తెలిపారు. తీరా ఆమె ఇంటికి వెళ్ళిన మహిళలను గదిలో పెట్టి రౌడీలతో దాడి చేయించినట్లు తెలిపారు. ఈ దాడిలో కలమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలైనట్లు చెప్పారు. డబ్బులు అడిగితే చంపడానికి కూడా వెనుకాడనని బెదిరించినట్లు వాపోయారు. దీంతో అక్కడి నుండి వచ్చిన మహిళలు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గతంలో కూడా కలమ్మ అనే మహిళపై దాడి చేసినప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేస్తే పటాన్‌చెరు పోలీసులు పట్టించుకోలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

### కేసు నమోదు చేశాం.. వినాయకరెడ్డి, సీఐ, పటాన్ చెరు

బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. గతంలో కూడా కలమ్మ అనే మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. విద్య అనే మహిళ పలువురు మహిళల వద్ద కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తాం.





సిరి

జాయింట్ సర్వే చేసిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

# కరీంకుంటను మింగిన రాబందులు !

శివంపేట మండలం కొంతాన్‌పల్లిలో మాయాజాలం

- జాయింట్ సర్వేలో వెల్లడి
- గత సర్వేయర్ల తప్పుడు నివేదిక
- కరీంకుంటలో ఎకరన్నర మాయం
- వెంచర్ పేరులో అమ్మకాలు
- చర్యలు తీసుకోని ఇరిగేషన్ శాఖ

3

మంగళవారం జాయింట్ సర్వే చేసిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు

శివంపేట తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన దృశ్యం (ఫైల్)

అధికారుల నిర్లక్ష్యం... ఉదాసీనత..కబ్జాదారులకు వరంలా మారింది. ప్రజలకు ఏ అవసరం వచ్చినా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధిగా ఉన్న ఓ నాయకుడు ఏకంగా ఇరిగేషన్ శాఖకు చెందిన కుంటను కబ్జా చేయడం విడ్డూరంగా ఉంది. మరీ ముఖ్యంగా రైతుల సమస్యలను పరిష్కరించే బాధ్యతగల పదవిలో ఉన్న నాయకుడే దీనికి సూత్రధారి అని తెలిసి రైతులు, గ్రామస్తులు మండిపడుతు... సుకొని అసలు కుంట కబ్జాకు గురికాలేదని తప్పుడు... దక్కింది. గతంలో ఓ సర్వేయర్ ఇచ్చిన తప్పు... రైతులంతా నష్టపోయే దుస్థితి ఏర్పడింది. ... గ్రామస్తులు అధికారులపై ఒత్తిడి తీసుకు... జాయింట్ సర్వే చేపట్టగా అసలు ర... మండలం కొంతాన్‌పల్లిలో ... నిర్ధారించారు. అయితే కుం... నోటీసులు ఇవ్వకుండా వేచి...

...5 - Page 1
...aily.com



# కరీంకుంటను మింగిన చైర్మన్‌పై కేసు



- కొంతాన్‌పల్లి పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి కబ్జా
- ఎట్టకేలకు స్పందించిన ఇరిగేషన్ అధికారులు

**శివంపేట, అక్టోబర్ 9(సిరిన్యూస్):** నీటిపారుదలకు చెందిన కుంటను రెండేళ్ళ నుండి కబ్జా చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌పై ఎట్టకేలకు పోలీసులు కేసు నమోదు చేశారు. శివంపేట మండలం కొంతాన్‌పల్లిలోని కరీంకుంట శిఖం భూమిని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి కబ్జా చేసిన విషయాన్ని సిరి దినపత్రిక గత ఆగస్టు 13న కరీంకుంటను మింగిన రాబందులు.. అనే శీర్షికన పతాక శీర్షికలో కథనాన్ని ప్రచురించడం జరిగింది. గ్రామానికి చెందిన సర్వే నంబర్ 341లోని కరీంకుంటను కబ్జా చేసి రోడ్డును వేసినట్లు నీటిపారుదల శాఖ డీఈ బుచ్చిబాబు విచారణ చేపట్టి శివంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు 329 క్లాస్ 3, 324 క్లాస్ 4, సెక్షన్-3 పీడీపీపీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇలావుండగా కరీంకుంట 3.5 ఎకరాల్లో విస్తరించి 35 ఎకరాల ఆయకట్టు కలిగివుంది. అయితే పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి తన వెంచర్‌కు కుంట ఆనుకొని ఉండడంతో ఇదే అదనుగా భావించి సుమారు 2 ఎకరాల వరకు కబ్జా చేశారు. దీంతో మత్స్యకారులు, రైతులు ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసినా అప్పట్లో పట్టించుకోలేదు. దీంతో రైతుల నుండి తీవ్రస్థాయిలో ఒత్తడి తేవడంతో సర్వేయర్‌తో సర్వే చేయించారు. కానీ కబ్జాదారుల ఒత్తడికి తలొగ్గిన సర్వేయర్ తప్పుడు రిపోర్టు అందించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే సిరి ప్రత్యేక కథనాన్ని ప్రచురించడంతో ఇరిగేషన్ అధికారులు విచారణ చేపట్టి కబ్జా నిజమని తేల్చడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.







GOVERNMENT OF TELANGANA
IRRIGATION & CAD.DEPARTMENT

From,
Sri. CH Bujjibabu, B.Tech.,
Deputy Executive Engineer,
Irr. Sub-Div No.6, Narsapur.

To,
The Station House Officer,
Shivampet Mandal,
Medak District

Letter No.DEE/ Irr Sub division 6/Narsapur/ 104/2025 Dt:08/10/2025

Sub: - Minor Irrigation –Irrigation Sub Division-6, Narsapur – Shivampet Mandal – Encroachment of Shikham FTL area of Kareem Kunta -Konthanpally(V), Shivampet(M), Medak (D)– Joint Survey conducted - Encroachment noticed in Shikam area - Request to take necessary action – Reg.

Ref: -1. Complaint Raised by Konthanpally Villagers on dt-17.06.2025
2. (Notice 1)/ Lr No DEE/ISD6/Narsapur/62/2025 Dt: 20.06.2025.
3. Lr No DEE/ISD6/Narsapur/83/2025 Dt: 18.07.2025.
4. (Notice 2)/ Lr No DEE/ISD6/Narsapur/92/2025 Dt: 13.08.2025.
5. Lr No DEE/ISD6/Narsapur/91/2025 Dt: 13.08.2025.

****

Anent to the reference & subject cited, wherein vide reference 1st cited above the Villagers of Konthanpally have raised a Complaint in this office briefing that, Sri Chinthala Venkatram Reddy resident of Konthanpally (V) have encroached the shikam, FTL and buffer area of Kareem kunta, Konthanpally (V) which belongs to the Survey No 341 to an extent of 03-27guntas.

In this regard joint inspection is conducted by me along with the Assistant Executive Engineer Shivampet Mandal , Mandal Surveyor and Revenue Inspector on 12.08.2025 and fixed the Shikam Boundaries as per Revenue records to an extent of 3 acres 27 guntas and during the inspection the shikam boundaries have been demarcated and notice that Sri Chinthal Venkatram Reddy have been encroached significantly into the shikam area by duly laying CC Road along with side Drain duly filling with the earthen soils which is directly affecting the submergence area of the tank and also Constructed RCC Culvert in the Shikam area and a temporary MS shed is constructed which affects the buffer area.

Further vide reference 2nd & 4th cited notices have been issued to Sri Chinthala Venkatram Reddy to clear the encroachments in the shikam area, but despite of the instructions given from this office no action regarding removal of encroachment has been taken up.

Vide refference 5th cited a letter was addressed to the Thasildar of Shivampet mandal as well as a copy to SHO Shivampet mandal to take necessary action regarding the encroachment of shikam area pertaining to kareem kunta situated at Konthanpally Village of Shivampet Mandal.

Therefore in view of all the above, the encroachments made in the shikam area of kareem kunta have not yet cleared despite of notices issued on 20.06.2025 & 13.08.2025 even after sufficient amount of time assigned.

Hence it is requested to take necessary action for the illegal encroachment made in the Government shikam area of Kareem kunta situated at Konthanpally Village ,Shivampet mandal under appropriate section.

Yours faithfully
Deputy Executive Engineer,
Irr. Sub-Div No.6, Narsapur.

# ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలి
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, వ్యయ పరిశీలకులు తో సమీక్ష
- జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు సిహెచ్.సత్యనారాయణ రెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికలను నిబంధనలను పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదే నని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమించిన జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు, (మేనేజింగ్ డైరెక్టర్ తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్) సిహెచ్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఆయన సంగారెడ్డి జిల్లా కు చేరుకున్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలోజిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు జి.రాకేష్ (మెదక్ జిల్లా ఆడిటింగ్ ఆఫీసర్ లు, ఎన్నికల నోడల్ అధికారులతో గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పిటిసి సభ్యుల ఎన్నికల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.




స్థానిక సంస్థల ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, అభ్యర్థుల వ్యయ పరిశీలన పర్యవేక్షణ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాలపై ఆయన సమీక్ష జరిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అధికారులందరూ కృషి చేయాలి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను ఎలాంటి ఇబ్బందులు గురి చేయకుండా ప్రభలోభాలకు లోను చేయకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలన్నారు. ఎఫ్ ఎస్ టి, టీం సభ్యులు అభ్యర్థుల వ్యయ పరిశీలన ప్రచార తీరుపై అభ్యర్థులు బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో డబ్బుల విత్ డ్రా పై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ సమయంలో సమర్పించిన ఖాతా నుండే ఎన్నికల ఖర్చులను పెట్టాలన్నారు. రూ :పదివేల కంటే లోపు నగదు రూపంలో ఖర్చు అన్నారు 10,000 పైగా వెచ్చించే మొత్తాన్ని చెక్కుల రూపంలో మాత్రమే ఖర్చు చేయాలని నామినేషన్ సమయంలో అందజేసిన ఖాతా నుండి ఈ డబ్బు ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీటీసీ జెడ్పిటిసి గ్రామ పంచాయతీ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల సిబ్బందికి ఎన్నికల పర్యవేక్షణ టీం లకు అవసరమైన అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలు పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి, డిప్యూటీ జెడ్ సి ఓ స్వప్న,డిపిఓ సాయిబాబా, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ రామాచారి, డీఈవో వెంకటేశ్వర్లు, సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం అందించాలి



- ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కల్పించాలి
- వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమయపాలన పాటించాలి
- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హత్నూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వార్డులను, మెడికల్ స్టోర్ రూమ్ లో మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే నిరుపేద రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించడం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అనేక రకాల సౌకర్యాలను కల్పించింది అన్నారు. వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ఆసుపత్రికి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వ్యాధుల వ్యాప్తిని నియంత్రించడానికి క్షేత్రస్థాయి సిబ్బంది అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసరంగా అవసరమైన అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది సమయపాలన



పాటిస్తూ రోగులకు మెరుగైన సేవలందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి

- హత్నూర ఏటిసి సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్):** మండల కేంద్రమైన హత్నూర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఏటిసి సెంటర్లో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు, అన్న వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, శిక్షణా సౌకర్యాలు, సెంటర్లో ఉన్న అవసరాలపై కలెక్టర్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఏ ఏ కోర్సులలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు విద్యార్థులకు అందుతున్న అధునాతన శిక్షణ పై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ లో అందిస్తున్న అధునాతన శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని శిక్షణలో మంచి నైపుణ్యం సాధించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఏటీసీ సెంటర్ లో ఉన్న మౌలిక సదుపాయాలు అవసరాల పై సమగ్రంగా సమీక్షించారు. రానున్న రోజుల్లో అడ్వాన్స్డ్ టెక్నాలజీ రంగంలోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఏటీసీలో శిక్షణ పొందిన వారికి భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ సందర్శనలో ఏటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు

- హాజరైన ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు
- శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షల వెల్లువ
- మిఠాయి పంచి టపకాయలు పేల్చి
- ఆదరించిన అభిమానానికి పేరు పేరున కృతజ్ఞతలు తెలుపిన సుహాసిని రెడ్డి

**కౌడిపల్లి అక్టోబర్ 9 (సిరి న్యూస్):** మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం కౌడిపల్లి మండల కేంద్రం లోని ఆమె నివాసంలో కౌడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు గ్రామస్తులు అభిమానులు భారీగా తరలివచ్చి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుహాసిని రెడ్డి జన్మదినం సందర్భంగా నియోజకవర్గ నలుమూలల నుంచి తరలి వచ్చిన రాజకీయ ప్రముఖులు, నాయకులు,అభిమానులు, సుహాసిని రెడ్డి ని శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ సుహాసిని రెడ్డి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపించ్చే అభిమానం మరువలేనిదని ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. తన భర్త కామ్రేడ్ కీర్తిశేషులు చిలుముల కిషన్ రెడ్డి, మామనర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చిలుముల విట్టల్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దలు చిలుముల చిన్నంరెడ్డి . మాటూరు శాఖయ్య, చంద్రం దుర్గ గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, పుండరీకం గౌడ్ ,రమేష్ గౌడ్ ,గొల్ల శ్రీనివాస్ యాదవ్ ,కూర్మ లక్ష్మణ్ ,తిరుమలేష్, వెంకటేష్ గుప్త ,గుడముల వెంకటేశం , మాక్బుల్ ,వీరేశ్ గౌడ్, చంద్రం కిశోర్ గౌడ్, బెస్త చిరంజీవి జగన్, నియోజకవర్గ వివిధ గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు..









# దాడికి యత్నించిన రాకేష్ కిషోర్ పై చర్యలు తీసుకోవాలి



- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి
- మనువాధాన్ని కుకటి వెళ్ళతో పెకిలించాలి

**మెదక్ రూరల్ అక్టోబర్ 9 (సిరి న్యూస్):** మాల మహానాడు మెదక్ జిల్లా అధ్యక్షుడు కల్లూరి సంజీవ, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ ఆధ్వర్యంలో మెదక్ లోని రాందాస్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు.భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సి జె ఐ బి ఆర్.గవాయ్ పై మనువాధ లాయర్ రాకేష్ కిషోర్ దాడికి యత్నించడం యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాలని, సాక్షాత్తు సుప్రీంకోర్టులో సైతం ఇలాంటి సంఘటన జరగడం యావత్తూ దేశం ముక్త కంఠంతో ఖండించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మనువాధాన్ని దేశంలో రోజురోజుకు ప్రేరెపించేవిధంగా కొంత మంది మనిషి రూపంలో ఉన్న విష నాగుల ప్రయత్నం చేస్తున్నారని, సిజెఐ గవాయ్ కేసు విచారిస్తుండగా మను ఉగ్రవాది లాయర్ రాకేష్ కిషోర్ దయాస్ వద్దకు వెళ్లి షూ తీసి ఆయనపై విసిరేందుకు ప్రయత్నించడం హేయమైన చర్యని అన్నారు.79 సంవత్సరాల స్వాతంత్ర్య భారతంలో ఇంక దళితులపై దాడులు చేయించడం సరైంది కాదన్నారు. లాయర్ రాకేష్ కిషోర్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఊ రుట్ల శివ, దయాసాగర్, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మన్నె బిక్షపతి గోవు యాదగిరి, కంబాల పోచయ్య, మాణిక్యం సంజీవ్, తుడుం మైపాల్, నీరుడి ఇసాక్ , ఎమ్మార్పీఎస్ సంజీవ్, యోహాన్, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యుల మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మెదక్ రూరల్ అక్టోబర్ 9 (సిరి న్యూస్) :**మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన శేరి.మహబూబ్ ఇటీవల మరణించారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి గురువారం నాగ్సన్ పల్లి గ్రామానికి చేరుకొని మృతుడి భార్య రేష్మా వారి పిల్లలను పరామర్శించి ఓదార్చి మనోధైర్యాన్ని తెలిపారు. అధైర్యపడొద్దు అండగా ఉంటామని భరోసాను కల్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు సోములు,సామెల్, మాధవ రెడ్డి, సాయి వర్ధన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# గణేష్ ట్రేడర్స్ లో రేషన్ బియ్యం పట్టివేత



**వెల్దుర్తి అక్టోబర్ 09 (సిరి న్యూస్) :** నిరుపేదలు తినవలసిన బియ్యాన్ని బడా బాబులు మాత్రం డబ్బులు చేసుకొని నిరుపేదలకు లేనిపోని చెప్పి పది రూపాయలకే బియ్యాన్ని కొని తిరిగి అవే బియ్యాన్ని ప్రభుత్వానికి విక్రయిస్తున్న ఈ బడా బాబులను ఏం చేసినా తప్పు లేదంటున్న అధికారులు. వివరాలకు వెళితే వెల్దుర్తి మండల కేంద్రంలో గణేష్ ట్రేడర్స్ లో సుమారు 90 సంచుల రేషన్ బియ్యం ఉన్నావని సమాచారం మేరకు మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు వెల్దుర్తి పోలీసుల సహకారంతో మా కుమ్మడిగా దాడి చేసి గణేష్ ట్రేడర్స్ రైస్ మిల్లులో నిలువచేసిన రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేశామని అధికారులు తెలియజేశారు. మండల కేంద్రంలో కొంతమంది దళారులు ఇట్టి రేషన్ బియ్యాన్ని అతి తక్కువ ధరకే కొని ప్రజలను మభ్యపెడుతూ తిరిగి అవే బియ్యాన్ని ప్రభుత్వానికి అమ్మడం ఎంతవరకు సమంజసం అని మండల ప్రజలు ఇట్టి దళారులపై మండిపడుతున్నారు. అంతేకాకుండా అధికారులు రేషన్ షాప్ ల పైన కూడా నిఘా పెట్టి ఇట్లాంటి దాడులు నెలకు ఒక్కసారైనా చేసిన



చాలావరకు నిరుపేదలకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని గ్రామస్తులు అధికారులను కోరుచున్నారు. ఇట్టి కేసులు నీరుగార్చాకుండా ఉంటే ఇంకొకసారి దళారులు ఇటువంటి బియ్యాన్ని కోనరాని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు.

# సొంత గూటికి మాజీ జడ్పీటీసీ




**చిన్న శంకరంపేట్ అక్టోబర్ 9 (సిరి న్యూస్) :** చిన్న శంకరంపేట మండల మాజీ జడ్పిటిసి పోతరాజు రమణ సొంత గూటికి చేరుకున్నారు హైదరాబాదులోని మైనంపల్లి హనుమంతరావు నివాసంలో పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి, చూసి పార్టీలో చేరడానికి నిర్ణయించుకున్నానని తెలిపారు అలాగే పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక మెజార్టీ సీట్లు గెలిపించే దిశగా పనిచేస్తానని తెలిపారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ బోయిని ప్రభాకర్ శంబుని రాజ్ కుమార్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చిన్నశంకరంపేట అక్టోబర్ 09 (సిరి న్యూస్) :** మండలంలోని సూరారం గ్రామంలో గురువారం ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని తీసుకొని వచ్చి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నాంచారి, వివో ఏ నాగరాజు, విజయ, గ్రామ సమైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు జయమ్మ, సిసి యశోద మహిళా సంఘం సభ్యులు వనిత, లక్ష్మి, ఊర్మిళ, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఆదుకోండి




**చేగుంట అక్టోబర్ 09,సిరి న్యూస్) :** పంచాయతీ సెక్రెటరీ వల్ల ఆత్మహత్య చేసుకున్న కొండి లక్ష్మి, తనకు న్యాయం చేయాలని కోరుతూ, లక్ష్మి భర్త అంజయ్య చేగుంట తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ, చేగుంట మండలం,పొలంపల్లి గ్రామం లో ఉన్న ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 97లో సర్వే చేసి తనకు ఒక ఎక్రా భూమి ఇచ్చి పట్టా పాస్ బుక్ త్వరగా ఇవ్వాలని చేగుంట ఎమ్మార్వో కి వినతి పత్రంఅందచేసినట్టు తెలిపారు, ఎమ్మార్వో మాట్లాడుతూ ఇట్టి విషయం పై అధికారులకు తెలియ చేసి,వారి అదేశాల మేరకు త్వరలోనే బాధిత కుటుంబానికి న్యాయం జరిగేటట్లు చూస్తా అని అన్నారు, ఈ కార్యక్రమంలో మాల, మానాడు రాష్ట కార్యవర్గ సభ్యులు, కొండి స్వామి, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయితారం నర్సింలు అంత్యక్రియలు

- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ రూరల్ అక్టోబర్ 9, (సిరి న్యూస్) :**మెదక్ పట్టణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ అయితరం నర్సింలు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి గురువారం మెదక్ పట్టణంలో అయితరం నర్సింలు అంత్యక్రియల్లో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరంవారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనారోగ్యంతో అయితారం నర్సింలు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్, నాయకులు కండెల.సాయిలు,ఏనుగుల రాజు,నర్సింలు, కసాపురం మధు, కిరణ్, భువన్ తదితరులు ఉన్నారు.



# జిల్లాకి దక్కిన అవార్డు




- సమాచార హక్కు చట్టం సమస్యలు పరిష్కరించడంలో మెదక్ జిల్లాకు ద్వితీయ స్థానం
- **19** నెలల కాలంలో సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో నిబద్ధతకు ప్రతిభా పురస్కారం
- రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతులమీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్



**మెదక్ రూరల్ అక్టోబర్ 9, (సిరి న్యూస్) :** సమాచార హక్కు చట్టం వారోత్సవాలు గురువారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో బెస్ట్ పెర్ఫార్మెన్స్ డిస్ట్రిక్ట్, బెస్ట్ పిఐ ఓ,బెస్ట్ డిపార్ట్మెంట్ ఇన్ డిస్పోజల్ ఆఫ్ ఆర్టిఐ కేసెస్ మొదలగు ఏడు విభాగాల్లో పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ క్రమం లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లా ద్వితీయ అవార్డు ను అందుకున్నారు.ఆర్టిఐ దరఖాస్తు లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పెండింగ్ లేకుండ వ్యవహారిస్తున్నందుకు గాను బెస్ట్ పెర్ఫార్మింగ్ డిస్ట్రిక్ట్ గా మెదక్ జిల్లా ఎంపీక అయిన సందర్బంగా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ అవార్డు ను తీసుకున్నారు. మెదక్ జిల్లా కి వివిధ అంశాల్లో అనేక అవార్డు లు వస్తున్నందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దిశా నిర్దేశం లో వివిధ శాఖల అధికారులు గా పని చేయడం గర్వం గా ఉందని అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలిపారు.ఎప్పటికప్పుడు ఆర్.టి.ఐ దరఖాస్తు లను త్వరగా పరిష్కరించాలని, పౌరులు అడిగిన సమాచారాన్ని గడువు లోపల ఇస్తున్నారా, లేదా అని కలెక్టర్ రివ్యూ చేసేవారని, ఈ సందర్బంగా అధికారులు తెలిపారు.




# బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ

- ఒకవైపు నామినేషన్లు మరొక వైపు హైకోర్టు స్టే
- రాష్ట్ర ప్రభుత్వ నాటకం
- బీఆర్ఎస్ మండల నాయకులు కోదండ కృష్ణ గౌడ్




**వెల్దుర్తి అక్టోబర్09, (సిరి న్యూస్) :** ఆరు గ్యారెంటీల లాగే, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల అంత డ్రామా.. అని మండిపడుతున్న మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్. వెల్దుర్తి మండల కేంద్రంలో ఈరోజు ఎలక్షన్ లపై హైకోర్టు స్టే విధించడంతో మండల స్థాయి నాయకులు అలాగే ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రజా పాలన అంటూ ప్రజలకు ఆరు గ్యారంటీలు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వక పోవడం, అలాగే ఒకవైపు నామినేషన్లు జిల్లా మండల కేంద్రలలో నాయకులు ఇస్తుండగానే ఇట్టి ఎలక్షన్లపై హైకోర్టు స్టే విధించడం రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనకు సిగ్గుచేటు అని మండిపడ్డారు. మీ ప్రభుత్వానికి నిజంగా బీసీల పట్ల ప్రేమ ఉంటే 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా..? చిత్తశుద్ధి ఉంటే మీ జాతీయ నాయకులతో డిల్లీ వేదికగా కోట్లాట పెట్టండి.. అని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయి. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేసారు తప్ప, బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదు. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీసారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసారు. ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపండి. మీకు, మీ పార్టీకి బీసీల పట్ల నిజంగా చిత్తశుద్ది ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడండి. పార్లమెంట్ లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చండి. అని రాష్ట్ర ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## వారిదాన్యం కొనుగోలు కేంద్రాలను
# సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్



**కౌడిపల్లి అక్టోబర్ 9 (సిరి న్యూస్)** :<వరి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ రైతులకు సూచించారు
గురువారం పిఎసిఎస్ ఆధ్వర్యంలో మండలంలో కౌడిపల్లి రైలాపూర్, వెల్మకన్న, ధర్మాసాగర్, గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాలలో తాసిల్దార్ కృష్ణ ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే మద్దతు ధర ఏ గ్రేట్ రకం 23 89 బి గ్రేడ్ 23 69 రూపాయలు అలాగే సన్న రకానికి ప్రభుత్వమందించే 500 అదనపు బోనస్ అందుకోవాలని అన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకువచ్చి కొనుగోలు కేంద్రాలకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో దుర్గా గౌడ్, మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్, ఆర్ ఐ శ్రీహరి ,సిబ్బంది సుధాకర్, అనిల్, అష్రఫ్ రైతులు తదితరులు పాల్గొన్నారు





# బీఆర్ఎస్ నాయకులు ఖబర్దార్?

- అభివృద్ధి చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు విమర్శలు
- దమ్ముంటే మాతో చర్చకు రండి
- బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన చిట్టిబాబు
- బీఆర్ఎస్ చేయని అభివృద్ధి కాంగ్రెస్ చేస్తుంది
- దామోదర రాజనర్సింహ పుణ్యమాంటూ ఆందోల్ జోగిపేటలో 250 కోట్ల అభివృద్ధి పనులు
- కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి
- కాంగ్రెస్ అభివృద్ధి పనులు నేను చూపిస్తా మీరు వస్తారా
- మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు

**అందోలు అక్టోబర్ 09 (సిరిన్యూస్) :** ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధిపై ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ విమర్శలు చేస్తుందని అందోలు-జోగిపేట మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఆకుల చిట్టిబాబు సవాల్ విసిరారు. గురువారం వాసవీనగర్‌లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం జోగిపేటలోనే రెండేళ్ల కాలంలోనే ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీలో రూ.250 కోట్ల అభివృద్ధి పనులు నడుస్తున్నాయన్నారు. రూ.80 కోట్లతో నిర్మిస్తున్న అజ్జమర్రి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని, మల్లన్న గండి నుంచి అజ్జమర్రి శివారు వరకు మట్టి రోడ్డు నిర్మాణం పూర్తయ్యిందని, మంజీరలో నీరు తగ్గగానే బ్రిడ్జి నిర్మాణం ప్రారంభమవుతుందని, మంగళవారం ఆర్అండ్‌బీ సీఈ కూడా పరిశీలించారన్నారు. జోగిపేట పట్టణం కళ కోల్పోవడానికి ప్రధాన కారకులు బీఆర్ఎస్ నాయకులేనని ఆరోపించారు. సంగుపేట వద్ద నుంచి బైపాస్ నిర్మిస్తున్నా ఆ పార్టీ ఎమ్మెల్యేలు పట్టించుకోలేదని దీనివల్ల పట్టణంలో వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదన్నారు. అందోలు వద్ద రూ.43 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.60 కోట్లతో 150 పడకల ప్రభుత్వాసుపత్రిని మంజూరు చేసి, 60 శాతం పనులు కూడా పూర్తయ్యాయన్నారు. రూ.6 కోట్లతో మున్సిపాలిటీ భవన నిర్మాణం జరుగుతుందన్నారు. రూ.20 కోట్లతో డివైడర్ పనులు కొనసాగుతున్నాయన్నారు. బీఆర్ఎస్ నాయకులకు బెదిరింపులకు భయపడేది లేదని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నా మాజీ జడ్పీ చైర్ పర్సన్ భర్త జైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి.నారాయణలు వారి స్వగ్రామాలకు కనీసం రోడ్లు కూడా వేసుకోలేదని ఆయన ఆరోపించారు. సీడీఆర్ ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనర్సింహ జడ్పీ చైర్‌పర్సన్ కావడం ఖాయమని ధీమా వ్యక్త చేసారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుం యాదయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఖాలీద్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు చోటుఖాన్, రాజు, హాజీ, అడ్డు, నజీర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ సమాజం అడహక్ కమిటీ ఎన్నిక



- సమాజం ముఖ్య నాయకుల సమావేశం
- ఈనెల 15న పూర్తిస్థాయి కమిటీ ఎన్నిక

**పటాన్ చెరు, అక్టోబర్ 9 (సిరి న్యూస్) :**వీరశైవ లింగాయత్ సమాజం పటాన్ చెరు నియోజకవర్గం అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేశారు. వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు ఆధ్వర్యంలో పటాన్ చెరు నియోజకవర్గ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసేందుకు పటాన్ చెరు ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన అడ్ హాక్ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ సభ్యుల వివరాలు..రామచంద్రపురం మండలం: బస్వరాజ్, సుధాకర్, విజయ్. అమీన్ పూర్ మండలం: సింగితం జగదీశ్, పట్టొల్ల ప్రవీణ్ కుమార్, పతి వినోద్, అభినవ్. పటాన్ చెరు మండలం: ఆకుల శంకరప్ప, పోచారం అశోక్, హనుమప్ప. జిన్నారం మండలం: మార్రి మల్లేశ్, ప్రసాద్, గుతాటి రమేష్. బీహెచ్ఈఎల్ ప్రాంతం: కనక సిద్దేశ్వర్, కె. జగన్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. పటాన్ చెరు పట్టణంలోని ఉమా మహేశ్వర ఆలయంలో ఈ నెల 15వ తేదీన సాయంత్రం 5 గంటలకు పటాన్ చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ అధ్యక్ష, కార్యవర్గ కమిటీని అధికారికంగా ఏర్పాటు చేయనున్నట్టు సమాజం ప్రతినిధులు తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గంలోని రామచంద్రపురం, పటాన్ చెరు, అమీన్ పూర్, జిన్నారం, గుమ్మడిదల మండలాల్లోని వీరశైవ లింగాయత్ సభ్యులు సమయానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు ఉమా మహేశ్వర్ టెంపుల్ చైర్మన్ శంకరప్ప, జిల్లా వీరశైవ లింగాయత్ కమిటీ ఉప అధ్యక్షుడు అవంచ సుధాకర్, సంయుక్త కార్యదర్శి అంతప్ప గూడెం శివకుమార్, జాయింట్ సెక్రెటరీ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్యం

- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం



**జహీరాబాద్. అక్టోబర్.09 (సిరి న్యూస్) :** జహీరాబాద్. నుండి చించోలి వయా మొగుడంపల్లి మండల మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు అంతర్ రాష్ట్రాలను కలిపే ఈ రోడ్డు గత రెండు నెలల క్రితం హోతి బి గ్రామం గోవింద్ పూర్ గ్రామం మద్యన కల్వర్టు పూర్తిగా ద్వంసం అయిపోయింది దింతో వాహనదారులకు చాలా తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి.ఆ తర్వాత కురిసిన భారీ వర్షాల వల్ల నీళ్లు ఎక్కడిక్కడనే ఆగిపోవడం జరిగింది కల్వర్టు పాడైపోయినందున నీరంత రోడ్డుపైకి రావడం జరిగింది గత నెలలో ఆర్.అండ్.బి డీఈఈ గారికి అక్కడి నుండే సమస్యను వివరించగా కల్వర్టు మంజూరు అయిందని వెంటనే పనులు చేపడతామని అధికారి చెప్పడం జరిగింది. కానీ సమస్య ఏర్పడి రెండు నెలలైన సమస్యను అధికారి దృష్టికి తెచ్చి కూడా నెల దాటిన ఇప్పటి వరకు కూడా కల్వర్టు నిర్మించలేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. పంట పొలాల్లో నీరు నిలబడి పంటలకు నష్టం జరుగుతున్నది నీళ్లు రోడ్డుపైకి వచ్చి నిలబడటం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కల్గుతున్నాయి వాహనదారులు క్రింద పడుతున్నారు ప్రమాదాలు జరుగుతున్నాయి అంతర్రాష్ట్ర,మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు కావడం వల్ల ఈ రోడ్డు ఎప్పుడు రద్దీగా ఉంటుంది నాయకులు తిరిగే రోడు మరి అధికారులు ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదు. దీనికంతటికీ కారణం అధికార పార్టీ నిర్లక్ష్యమే కనీసం ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకుని వెంటనే ఆ కల్వర్టును నిర్మించాలని డిమాండ్,ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీనివాస్ రెడ్డి,సి.యం.విష్ణువర్ధన్ రెడ్డి,చెంగల్ జైపాల్,లు ఉన్నారు

# ఐలా పారిశ్రామికవాడకు తాగునీటి సౌకర్యాన్ని కల్పించండి

- ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గించండి
- జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, అక్టోబర్ 9 (సిరి న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ ఐలా పరిధిలో ఉన్న పరిశ్రమలకు మంచి నీటి కనెక్షన్లు లేకపోవడం మూలంగా కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. వారికి వెంటనే ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి ప్రతి పరిశ్రమల కు మంచినీటి కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలసి పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో గల బిహెచ్ఇఎల్ బీఈమ్యాక్ సొసైటీ కాలనీ వాసులకు సైతం మంచినీటి కనెక్షన్ల కోసం వసూలు చేస్తున్న ఇంప్రూవ్మెంట్ చార్జీలను తగ్గించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్లోని జలమండలి కార్యాలయంలో ఎండి అశోక్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో జలమండలి ద్వారా చేపడుతున్న మంచినీటి సరఫరా, రిజర్వాయర్లు, నూతన కనెక్షన్లపై చర్చించారు. ప్రధానంగా పటాన్ చెరు డివిజన్ పరిధి లోని ఐలా పారిశ్రామిక వాడలో గల వందలాది పరిశ్రమలలో నిత్యం వేలాదిమంది కార్మికులు పనులు చేస్తూ ఉపాధి పొందుతున్నారని తెలిపారు. పరిశ్రమలకు మంచినీటి కనెక్షన్లు లేకపోవడం మూలంగా తాగునీటి కోసం ప్రతిరోజు కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇటీవల పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు తన దృష్టికి తీసుకొని వచ్చారని పేర్కొన్నారు. జల మండలి ఆధ్వర్యంలో ప్రతి పరిశ్రమకు మంచినీటి కనెక్షన్లు అందించేలా వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధి లోని ఉస్మాన్ నగర్ లో బిహెచ్ఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు బిఈమెక్ సొసైటీ పేరుతో గృహాలను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తు న్నారని తెలిపారు. ఇటీవల మంచినీటి కనెక్షన్ల కోసం జల మండలికి దరఖాస్తు చేసుకోగా... మూడు కోట్ల రూపాయలు చెల్లించాలని ఇందులో 86 లక్షల రూపాయలు ఇంప్రూవ్మెంట్ చార్జీలు కట్టాలని నోటీసులు అందజేశారని తెలిపారు. ప్రస్తుతం కాలనీలో అత్యధిక శాతం ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్నారని... మూడు కోట్ల రూపాయలు చెల్లించే ఆర్థిక పరిస్థితులు వారికి లేవని ఆయన తెలిపారు. 86 లక్షల రూపాయల ఇంప్రూవ్మెంట్ చార్జీలను రద్దు చేస్తే మిగతా డబ్బులు కట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని జలమండలి ఎండి అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎండి అశోక్ రెడ్డి అతి త్వరలో వీటికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, ఐలా ప్రతినిధులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు నరసింహ, ఉమేష్, మధు, బీఈ మ్యాక్ అధ్యక్షులు శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మాతృభూమిని ప్రేమించాలి

- సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్
- అప్పల ప్రసాద్
- ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు



**ఝరాసంగం అక్టోబర్ 9( సిరి న్యూస్) :** భారతదేశంలో పుట్టడం మన అదృష్టంగా భావించి ప్రతి ఒక్కరూ మాతృ భూమిని ప్రేమించాలని సామాజిక సమరసత రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ అన్నారు. ఝరాసంగం మండలం బర్దిపూర్‌లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల భాగంగా గ్రామంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారతమాత, డాక్టర్ హేడ్గేవార్, గురుజీ చిత్రపటాలతో పాటు కాషాయ ధ్వజం చేత పట్టుకొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థగా ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించిందని అన్నారు. స్వామి వివేకానంద, బాల గంగాధర్ తిలక్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. హిందూ సమాజంలో సౌశీల్యాన్ని పెంపొందించి జాతి నిర్మాణంలో భాగస్వామ్యం కల్పించడం హేడ్గేవార్ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో లక్షకు పైగా శాఖలు నిర్వహిస్తూ, తన భావజాలాన్ని దేశ వ్యాప్తంగా విస్తరింపజేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. గ్రామంలో నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, భక్తులు పాల్గొన్నారు.





# పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కృషి

- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు



**సదాశివపేట. అక్టోబర్ 9. (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణాభివృద్ధికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, మాజి మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ చింతా గోపాల్ లు అన్నారు. గురువారం సదాశివపేట పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో రూ పది కోట్లు పనులకు ఈనెల 7న టెండర్లు పిలవబడిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ముఖ్యమంత్రి నిధుల ద్వారా మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రూ 25 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అందులో మొత్తం 324 పనులకు గాను 208 పనులకు మాత్రమే ప్రభుత్వం రూ 13 కోట్లు మంజూరు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాత ధోరణి అవలంబించి సదాశిపేట పట్టణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కోడూర్ అంజయ్య, అక్బర్ హుస్సేన్, ఇంద్ర మోహన్ గౌడ్, నాగుల విజయ్ కుమార్, నాగనాథ్, బరాడి శివ, నాసీర్, వాదోని రాజు, జబ్బర్, దిడిగే నాగేష్, ఫణి, కామేల్, ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

- డీఈఓ వెంకటేశ్వర్లు
- మండలం లో స్కూళ్ల తనిఖీలు

**పటాన్ చెరు, అక్టోబర్ 9, (సిరి న్యూస్):** విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన గురువారం స్థానిక ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్ తో కలిసి ఘనపూర్, ముత్తంగి ఉన్నత, ప్రాథమిక పాఠశాల లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో కూర్చుని ఉపాధ్యాయులు చెబుతున్న తరగతి బోధన విధానం స్వయంగా పరిశీలించారు. మెరుగైన సామర్థ్యాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు మరింత కృషి చేయాలని సూచించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ అందుబాటు లో ఉంచుకుని పిల్లల కు సులువుగా అర్థం అయ్యే రీతిలో బోధన చేయాలని చెప్పారు. ఘనపూర్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల తో పాటు ఇస్నాపూర్ ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు. ఆయన వెంట ఆయా పాఠశాల ల హెడ్ మాస్టర్ లు రామానుజం, దేవదాసు, జయశ్రీ తదితరులు ఉన్నారు.

**ఇస్నాపూర్ లో....**

ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణలో భాగంగా రెండో రోజు జరుగుతున్న కార్య క్రమాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, పటాన్ చెరు మండల విద్యాధి కారి నాగేశ్వర్ నాయక్, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ రోజు శిక్షణలో ఫిజికల్ కాంపొంటింగ్ కోర్సు బోధన గురించి అడిగి తెలుసుకున్నారు, కోర్సు డైరెక్టర్, ప్రధానోపా ధ్యాయురాలు జయ శ్రీ, ఆర్పీలుగా పనిచే స్తున్న మేరీ హెలెన్, అన్వర్ సుల్తానా, ఉమా నాగశ్రీ, ఉషా కుమారి, సుందర్ రావు లు వ్యవహరిస్తున్నారు. ఈ శిక్షణలో పటాన్ చెరు, జిన్నారం మండలాల కు చెందిన గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ఆరోగ్య కేంద్రంలో.. సిబ్బంది ఎక్కడ?



- మెడికల్ ఆఫీసర్ లీవ్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

**సిద్దిపేట జిల్లా, అక్టోబర్ 9 (సిరి న్యూస్)** ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించట్లేదని జిల్లా కలెక్టర్ హైమావతి ఆగ్రహం వ్యక్తం చేశారు. కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించారు. మెడికల్ ఆఫీసర్ సెలవు సిబ్బంది తీసుకున్నట్లుగా తెలుపగా, సెలవు మంజూరు గురించి డిఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ చేసి నిజనిర్ధారణ చేశారు. ఓపి రిజిస్టర్ చెక్ చేస్తూ ఓపి కౌంట్, ఫార్మా కౌంట్ మ్యాచ్ కావట్లేదని అసహనం వ్యక్తం చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ అనుమతి లేనిదే ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్ గైర్హాజరు పైన ఆగ్రహం వ్యక్తం చేసి యాక్షన్ తీసుకోవల సిందిగా డిఎంఅండ్ఎచ్ఓ నీ ఫోన్ ద్వారా ఆదేశించారు. ఆసుపత్రి అన్ని గదులు పరిశీలిస్తూ ల్యాబ్ గదిలో పరిశుభ్రంగా లేదని అటెండర్ పైన ఆగ్రహం వ్యక్తం చేసి విధులు సక్రమంగా నిర్వహించాలని, లేనిహెడల కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఓపికగా మెరుగైన వైద్యం అందించడమే మీ వీధి అని సిబ్బందిని ఆదేశించారు.



# పటాన్ చెరులో కిలాడి లేడీ 18 కోట్లు మాయం

- రాయలసీమ కు చెందిన మాజీ ఎమ్మెల్యే పేరు చెప్పి ఘన మోసం

**పటాన్ చెరు, అక్టోబర్ 9, (సిరి న్యూస్):** రాయల సీమ ప్రాంతానికి చెందిన ఒక మాజీ వైసీపీ ఎం ఎల్ ఏ పేరు చెప్పుకుని కిలాడి లేడీ రూపాయలు 18 కొట్లు సేకరించి చేతులెత్తేసింది. పటాన్ చెరు పోలీసుల కథనం మేరకు, సీతాఫల్ మండి చెందిన ఉమాదేవి, లక్ష్మి, నందిని మరి కొందరు కలసి పటాన్ చెరు ఏ పి ఆర్ కాలని లో ఉంటున్న విద్య అనే మహిళ కు డబ్బులు ఇచ్చారు. ఈమె స్వంత ఊరు చిత్తూరు జిల్లా లోని గ్రామం. ప్రస్తుతం ఆమె పటాన్ చెరు లో ఉంటున్నారు. బంగారం, ఇన్వెస్ట్మెంట్ లో భాగంగా వారు దాదాపు మొత్తం 18 కోట్ల రూపా యల వరకు ఆమెకు చెల్లించారు. ఎన్ని రోజులు గడుస్తున్న తమ డబ్బులు తిరిగి ఇవ్వక పోవటం తో ఫోన్ లు చేసి చేసి ఈ రోజు ఆమె ఇంటికి రమ్మంటే ఇంటికి వచ్చారు. అందరూ ఇంట్లోకి వెళ్లిన తరువాత లోనికి పిలిచి తలుపులు మూసి. వచ్చిన వారి పై దౌర్జన్యం చేసేందుకు యత్నించారు. ఈ దాడిలో కలమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిం చారు. పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం



**చేగుంట అక్టోబర్ 09 (సీరి న్యూస్):** చేగుంట మండలంలోని 132/33 సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా శుక్రవారం రోజున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ సంపత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటల నుండి చేగుంట మండలంలో ఆర్ ఎస్ జి, పైయినీర్ ,చంద్రంచల్ ,చేగుంట మండల కేంద్రం లోని చేగుంట ,బోనాల ,అనంత సాగర్ 33KV లైన్లు అదేవిధంగా చేగుంట,అనంతసాగర్,కర్నాల్ పల్లి,చందాయ్ పేట,గొల్లపల్లి,కసాన్ పల్లి సబ్ స్టేషన్, పరిధిలోని వీళ్ళజ్ ,ఇండ స్ట్రియల్ , అగ్రికల్చర్ ఫీడర్లకు ఉదయం 10 గంటల నుండి మ:4:00గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. దీనికి గాను చేగుంట పట్టణ,మండల ప్రజలు సహకరించలని ఏఈ సంపత్ కుమార్ తెలిపారు.

## నామినేషన్ ఏర్పాట్లను పరిశీలించిన

# రాష్ట్ర ఎన్నికల పరిశీలనాధికారి



**నిజాంపేట,అక్టోబర్ 9 (సిరిన్యూస్) :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ జెడ్పిటిసి ల ఎన్నికల సంబంధించి నామినేషన్ ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల పరిశీలనఅధికారి వెంకటేశ్వర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ నగేష్ లు నామినేషన్ల స్వీకరణ సెంటర్ ఎన్నికల పోలింగ్ బూత్ లను తనిఖీ చేశారు. ఈసందర్భంగా స్థానిక ఎన్నికలు ప్రశాంతమైన వాతా వరణంలో జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసు కోవాలని అధికారులకు సూచించారు. ప్రతిరోజు స్వీకరించిన పత్రాలను భద్రపరిచి సంబంధిత రిజిస్టర్ నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ బూతులను సందర్శించి ఎన్నికలవేళ ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా చూసు కోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఏపీవో శ్రీనివాస్, ఇన్చార్జ్ ఎంపీవో వెంకట నరసింహారెడ్డి,రామాయంపేట సిఐ వెంకట్ రాజా గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి



- రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడా కారులను అభినందించిన ఎమ్మెల్యే జీఎంఆర్

**పటాన్ చెరు , అక్టోబర్ 9, (సిరి న్యూస్)** : విద్యార్థి దశ నుండి క్రీడల పట్ల ప్రోత్సాహం అందిస్తే.. అద్భుతమైన విజయాలు సాధిస్తారని, ఇందుకు బీరం గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులే ఉదాహరణ అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన ఉషూ (కిక్ బాక్సింగ్) రాష్ట్ర స్థాయి పోటీల్లో బీరంగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం. అశ్విని అండర్ 17 విభాగంలో బంగారు పతకం సాధించింది. త్వరలో కాశ్మీర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఇదే పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రుత్విక రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సంగారెడ్డి జిల్లా స్థాయి షటిల్ బ్యాట్మింటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. రాబోయే జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో మెరుగైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో పటాన్చెరు పేరును నిలబెట్టాలని కోరారు. క్రీడాకారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులను క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించేలా సంపూర్ణ సహకారం అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత, ఫిజికల్ డైరెక్టర్ అమూల్యను ఎమ్మెల్యే జిఎంఆర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, చంద్రశేఖర్, మాణిక్ ప్రభు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 11 నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్)** :హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 11 నుండి రెండు రోజుల పాటు జరుగను న్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చు కుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని అన్నారు. రెండవ రోజు 12వ తేదీ సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. కార్యక్రమంలో అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవానిచంద్ర ఆదేశాల ప్రకారం గురువారం బాలసదన్, సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య తనిఖీ నిర్వహించటం జరిగినది. ఈ తనిఖీలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరని ఈ సందర్భంగా తెలియ జేసారు.

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్)**:

# పెళ్ళయి మూడు నెలలు



**పటాన్ చెరు, అక్టోబర్ 9 (సిరి న్యూస్)** : పెళ్ళయిన మూడు నెలలకే వివాహిత అదృశ్యం అయిన సంఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం మేరకు మధ్య ప్రదేశ్ కు చెందిన ఒక జంట గత మూడు నెలల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ పారిశ్రామిక వాడలో భర్త సెక్యూరిటీ గార్డు గా పని చేస్తున్నారు. అతని భార్య భర్త డ్యూటీ కి వెళ్ళింది చూసి భర్త కు ఫోన్ చేసి ఇంట్లోంచి వెళ్లిపోయింది. తరువాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. భర్త అతుల్ చౌక్షి, ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మందుబాబులకు జరిమానా

**పటాన్ చెరు, అక్టోబర్ 9, (సిరి న్యూస్)** :డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు బడిన అయిదు గురికి సంగారెడ్డి కోర్టు జరిమానా విధించిందని ట్రాఫిక్ సి ఐ లాలు నాయక్ తెలిపారు. గత రెండు రోజుల కిందట నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ క్యాంప్ లో పట్టు బడిన అయిదుగురి నీ బుధవారం కోర్టు లో హాజరు పరిచినట్లు చెప్పారు. వీరిలో కోర్టు ఒకరికి 1000. నలు గురికి 1500 చొప్పున జరిమానా విధించిందని ఆయన తెలిపారు. పట్టణం పరిధిలో వాహన దారులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో చిక్కితే మరింత కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా సిద్ధంగా ఉండాలి

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్)** : స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని సంగారెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ నేతలు ఎమ్మెల్యేను కలసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానా ల్లో పార్టీ పరంగా బలమైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకో వడంతో పాటు జెడ్పీలను సైతం కైవసం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థలు నిర్వ హించడంలో ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ రేవంత్ ఫార్ములా ఇదే అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో కంది మండల బిఆర్ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం

- హైకోర్టు తీర్పుతో నిరాశ చెందాం
- సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 9 (సిరి న్యూస్)** : బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం ఒంటరి పోరాటం చేశారు. సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించారు. కులగణన చేయడంతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీ ల లెక్క తేల్చారని, బీసీ నోటికాడి బువ్వ అందకుండా పోయింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇప్పటికైనా బీసీల ఆవేదనను అర్థం చేసుకోవాలి. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు అని సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగం అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ తెలియ జేసారు.